# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 28 | పేజీలు: 5 | వెల: రూ.4/- | శనివారం 20 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## సాయుధ పోరాట విరమణ ఆలోచనే లేదు

### మావోయిస్టు నేత జగన్ కీలక ప్రకటన!!

### బహిరంగ ప్రకటనకు ఖండన

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)



కామ్రేడ్ సోను పద్ధతిపై అధికారిక ప్రతినిధి జగన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు, ఇది పార్టీ ముఖ్య ఉద్దేశాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. సోను అనుసరించిన పద్ధతి అర్థం కావటం లేదని తెలిపారు. ఒకవేళ ఎవరైనా ఉద్యమాన్ని విడిచిపెట్టాలని భావిస్తే పార్టీ కమిటీలో చర్చించి అనుమతి పొందవచ్చని చెప్పారు. తన అభిప్రాయాన్ని పార్టీ విభాగాలకు పంపించి ఉంటే జవాబులు దొరికేవి అన్నారు.

# అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరా

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### సీఎం రేవంత్ రెడ్డి నిధులు కూడా ఇచ్చారని వెల్లడి

### కడియం రాజీనామా చేయాలంటూ బీఆర్ఎస్ పోస్టు కార్డుల ఉద్యమం

### నిరసనల్లో పాల్గొంటున్న రైతులు, స్థానిక నేతలు

### పార్టీ మారిన ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయి. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ సొంత నియోజకవర్గంలోనే తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు, స్థానిక రైతులు ఆయనపై పోస్టు కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించి, తమ నిరసనను వినూత్నంగా తెలియజేస్తున్నారు. మరోవైపు, పార్టీ ఫిరా యించిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం నోటీసులు జారీ చేయడం ఈ వ్యవహారానికి మరింత ప్రాధా న్యతను చేకూర్చింది. ఈ పరిణామాలపై వరంగల్‌లో కడియం శ్రీహరి స్పందించారు. కేవలం

..మిగతా 2లో

# 'తెలంగాణ రైజింగ్ 2047

### ఇదే మా నినాదం

### పబ్లిక్ అఫైర్స్ ఫోరం సదస్సులో సీఎం రేవంత్

### ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

### పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా వార్షిక సదస్సులో ప్రసంగం

### విజన్ తెలంగాణ, రైజింగ్ అంశంపై ప్రసంగం




హైదరాబాద్, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)

అభివృద్ధి కోసం తెలంగాణ రైజింగ్ 2047 రూపొందించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో కోటి మంది ప్రజలు నివసిస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లో ఆర్ఆర్ఆర్ కూడా నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం 70 కి.మీ. ఉన్న మెట్రోను 150 కి.మీ.కు విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ఢిల్లీలో జరుగుతున్న పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా వార్షిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. విజన్ తెలంగాణ.. రైజింగ్ అనే అంశంపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సదస్సులో 500 మంది ప్రతినిధులను ఉద్దేశించి ఆయన ప్రసంగం సాగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాగించిన ప్రసంగం, హైదరాబాద్ నగరం శర వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. మెట్రోలో ప్రస్తుతం రోజుకు 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో మెట్రో ప్రయాణికులను 15 లక్షలకు పెంచాలనేదే తమ లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా మూసీ తీరాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. మూసీ రివర్‌ఫ్రంట్

..మిగతా 2లో

## సెప్టెంబర్ 30 లోపు

# స్థానిక ఎన్నికలు అసాధ్యం



### కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు

### ఎమ్మెల్యేల వ్యవహారంపై స్పీకర్‌దే తుది నిర్ణయం

### కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలకు కవిత బలి

### మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

### సీఎంతో న్యూజెర్సీ గవర్నర్ భేటీ

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)

స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక ఎన్నికలు జరపడం కష్టమని తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనా స్పందించారు . కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల జీతాల నుంచి రూ.5000లు ఆ పార్టీకే వెళ్తుందని అన్నారు. నిధులు సైతం బీఆర్ఎస్‌కే వెళ్తున్నాయని తెలిపారు. అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ తమకు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని, సమయం కేటాయించాలని కోరారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలకు సంబంధించిన పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలు ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీ-ఆర్, హరీష్ రావు, సంతోష్ రావు కలిసి ఒక ఆడపిల్ల (కవిత)పై దాడి చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇది వారి కుటుంబ సమస్య అని, దీనికి తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నేను ఎక్కడా కవితకు సపోర్ట్ చేయడం లేదు. ఇది వారి ఇంటి సమస్య. ఆస్తి తగాదాల వల్ల వారి కుటుంబ సమస్యలు బజారున పడ్డాయి. ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని తిరస్కరించారు. ఆ నలుగురిని తెలంగాణ ప్రజలు బహిష్కరించారని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు

..మిగతా 2లో



## గుజరాత్ అనుభవంతో దేశంలో

# డిజిటల్ విప్లవం

### వీధి వ్యాపారికి, సీఈఓకి ఒకే టెక్నాలజీ: ప్రధాని మోదీ

### టెక్నాలజీనే దేశంలో అతిపెద్ద ఈక్వలైజర్ అన్న ప్రధాని మోదీ

### అంత్యోదయ స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ పథకం అమలు చేస్తున్నామన్న మంత్రి అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)

దేశంలో టెక్నాలజీనే అతిపెద్ద ఈక్వలైజర్ (సమానత్వ సాధనం) అని, ఇది వీధి వ్యాపారి నుంచి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ వరకు ప్రతి ఒక్కరికీ సాధికారతను అందించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ

..మిగతా 2లో

## 12,452 పోలీసు ఉద్యోగాల


# భర్తీకి కసరత్తు

### పోలీసు శాఖలో భారీగా ఉద్యోగాల భర్తీకి సన్నాహాలు

### మొత్తం 12,452 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తింపు

### అత్యధికంగా సివిల్ కానిస్టేబుల్ పోస్టులు 8,442

### ప్రభుత్వానికి ఖాళీల వివరాలు సమర్పించిన పోలీస్ శాఖ




### నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)

తెలంగాణలోని నిరుద్యోగులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. పోలీస్ శాఖలో భారీ సంఖ్యలో ఖాళీలను భర్తీ చేసేందుకు వేగంగా కసరత్తు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీలలో

..మిగతా 2లో

## మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే

# నట్టేట ముంచుతారు

### అరచేతిలో వైకుంఠం చూపించి..

### ఇప్పుడు చుక్కలు చూపిస్తున్నారు

### అభివృద్ధి అంటే బీఆర్ఎస్: మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)

అరచేతిలో వైకుంఠం చూపించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఇచ్చిన

..మిగతా 2లో

# పశు వైద్యులు దేశ సుస్థిరాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

బుద్వేల్, సెప్టెంబరు 19 (నమస్తే ఉదయం) : పశు వైద్య నిపుణులు జంతువుల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండ, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణలో బాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం చాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. రాజేంద్రనగర్ లో శుక్రవారం జరిగిన పీవీ నర్సింహ్మారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం 5వ స్నాతకోత్సవానికి ఆయన అధ్యక్షత వహించి డిగ్రీ పట్టాలు, బంగారు పతకాలు, మెరిటోరియస్ టీచర్స్ అవార్డులు అందజేశారు. అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ, డైరీ టెక్నాలజీస్టులు షోషకాహారంలో అవిష్కరణలు, మన అహారం సురక్షితంగా, స్థిరంగా ఉండేలా చూసుకోవాలన్నారు. మత్స్య నిపుణులు మన జల వనరుల సంరక్షకులుగా ఉం డాలన్నారు. సంప్రదాయాన్ని సాంకేతికతతో మిళితం చేస్తు అహార భద్రతకు తోడ్పడలన్నారు. దేశానికి ప్రధానిగా సేవలందించిన పీవీ నర్సింహ్మారావు పేరు తో ఉన్న పశు వైద్య విశ్వవిద్యాలయం ఐదవ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించడం గర్వంగా ఉందన్నారు. ఆయన ఆదర్శాలతో విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అద్యాపకులు, శాస్త్రవేత్తలు వర్శిటీ ని సన్మార్గంలో నడిపించాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి బోర్డు (ఎన్డీడీబీ) ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మీనేష్ షా స్నాతకోత్సవ ఉపన్యాసం చేశారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహ్మారావు పేరుతో ఉన్న పశువైద్య విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొని ప్రసంగించడం గర్వకారణంగా బావిస్తున్నానన్నారు. డిగ్రీలు పొందిన వారందరికి అభినందనలు తెలియజేశారు. పశు వైద్య నిపుణులు పశు ఉత్పత్తి రంగాల పైనే కాకు ండ దేశంలోని అన్ని రంగాలలో విస్తరించి సేవలను అందించాలన్నారు.



మూడు బంగారు పతకాలు సాధించిన లోకేష్ కు పథకాలతో పాటు డిగ్రీ బహుకరిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

మనుష్యులకు వచ్చే చాలా రోగాలు పశువుల ద్వారా వస్తాయని, వాటి నివారణపై దృష్టి సారించడమే కాకుండ ప్రజలలో అవగాహన పెంచాలన్నారు. వ్యవసాయం భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముఖగా ఉండే జాతీయ జీడీపీ కి 16శాతం తోడ్పాటు అందించగా, ఇందులో పశు సంవర్ధక రంగం వ్యవసాయ గ్రాస్ వాల్యూ యాడెడ్ లో 31శాతం అన్నారు. అదే దేశ గ్రాస్ వాల్యూ యాడెడ్ లో 5.5 శాతం వాటా కలిగి ఉందన్నారు. పశువైద్య శాస్త్రాలు పాడి పరిశ్రమ నవకల్పన ప్రాముఖ్యతను డాక్టర్ మీనేష్ షా వివరించారు. భారతీయ పాడి, పశు సంపద పరిశ్రమలను బలోపేతం చేయడానికి సుస్థిర పద్దతులు, సాంకేతిక పురోగతుల అవసరం ఉందన్నారు. పశువైద్య విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ ఎం జ్ఞాన ప్రకాశ్ విశ్వవిద్యాలయం సాదించిన విజయాలు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వివరాలను అందజేశారు. పశు వైద్య విధ్య, పరిశోధన, విస్తరణ నైపుణ్యాన్ని పెంపొందించడానికి నిబద్ధతతో పనిచేయాలన్నారు. కఠోర శ్రమ, ధృఢ సంకల్పాలకు పట్టభద్రులైన విద్యార్థులు చేసిన కృషి



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ డాక్టర్ మినేష్ షా

అభినందనీయమన్నారు. పశువైద్య రంగంలో పనిచేస్తున్న వారు సేవ చేయడంతో పాటు నవకల్పనల వారసత్వాన్ని ముం దుకు తీసుకువెళ్లాలన్నారు. ఈ స్నాతకోత్సవంలో 524 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేశారు. వారిలో 16మంది పీహెచ్‌డి, 69మంది మాస్టర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్, 345 మంది బీవీఎస్సీ పట్టభద్రులు, 54 మంది బీటెక్ డైరీ సన్స్, 40 మంది బ్యాచిలర్ ఆఫ్ పిషరీస్ సైన్స్ విద్యార్థులతో పాటు వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన 25 మందికి బంగారు పతకాలను, ఇద్దరు అద్యాపకులకు మెరిటోరియస్ టీచర్ అవార్డులను అందజేశారు. లోకేశ్ అనే విద్యార్థి మూడు బంగారు పతకాలు సాదిం చారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. శరత్ చంద్ర, పాలకమండలి సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**బస్తి దావఖాన, పార్క్ లో ఉన్న 2.5 టన్నుల వ్యర్థాలను తొలగించిన బిజెపి నాయకులు**

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం) ప్రతి ఒక్కరు తమ తమ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకుంటూ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కూకట్ పల్లి డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు బాలు యాదవ్ అన్నారు. స్వచ్ఛభారత్ అభియాన్ (పక్వాడ) లో భాగంగా శు క్రవారం డివిజన్ పరిధిలో గల ప్రగతి నగర్ బస్తి దవాఖానా, హెచ్ఎండిఏ పార్క్, రోడ్లమీద ఉన్న దాదాపు 2.5 టన్నుల వ్యర్థాలను బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో ఎవరు చెత్త వేయవద్దు అని, ప్రతి ఒక్కరు తమ



తమ ఇంటి వద్దకు వచ్చే చెత్త ఆటోలలో వేయాలని ప్రజలకు సూచించారు. రోడ్లమీద చెత్తను వేయడం వలన వ్యర్థ పదార్థాలు కూలిపోయి అనారోగ్యాల బారిన పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు భూపాల్ రెడ్డి, జీఎస్ శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకుడు గంగుల రాజిరెడ్డి, బీజేవైఎం సాయి, వాయిస్ ప్రెసిడెంట్ కవిత, వాయిస్ ప్రెసిడెంట్ ప్రశాంత్, సీనియర్ నాయకుడు మురళీ, మహిళా మోర్చా సంధ్య, రజినీ, అరుణ, సుకనియా, కిషోర్, నరేష్, విక్రమ్, రవి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొని స్వచ్ఛ భారత్ అభియాన్ ని విజయవంతం చేశారు.

# సెప్టెంబర్ 30 లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

**మొదటి పేజీ తరువాయి...**


చేయిస్తామని గతంలో కిషన్ రెడ్డి చెప్పారని, కానీ ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో దర్యాప్తు జరుపుతామని కిషన్ రెడ్డి గతంలో చెప్పారు. కానీ ఇప్పటివరకు ఎందుకు మాట్లాడటం లేదు? కేటీఆర్ ఏం చెబితే కిషన్ రెడ్డి అది చేస్తారు. సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే అన్ని వివరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ కేసు నుంచి సీబీఐ మొదటి నుంచి దర్యాప్తు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయి. కాళేశ్వరం సీబీఐ విచారణ జరపకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ మెట్రో రైలుపై మాట్లాడుతూ, ఎల్ అండ్ టి తీసుకునే నిర్ణయాలపై ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు. 'ఎల్ అండ్ టి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఎల్ అండ్ టితో ఒప్పందం కుదుర్చుకోవాలని చెబుతోంది. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం బయటకు పోతుందని ఎక్కడ చెప్పలేదని రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. మా ఈగల్ టీం గోవా వెళ్లి డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని పట్టుకుంది. హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్ తయారీ కంపెనీ గత ప్రభుత్వంలోనే ఏర్పడింది. కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికారని ఆరోపించారు. 2014-19 మధ్య టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, చట్టసభల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు- కాదు. హరీష్ రావే మాకు 37 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అసెంబ్లీలో చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రాష్ట్రానికి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం. ప్రస్తుతం 2 లక్షల మెట్రిక్ టన్నుల కొరత ఉంది. బీజేపీ, టీఆర్ఎస్ ఈ విషయంలో రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. నక్సలైట్లు- లొంగిపోవడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పాలసీలు తీసుకొచ్చాయని చెప్పారు. - టెర్రరిస్టులతో చర్చలు జరపడానికి కేంద్రం సిద్ధంగా ఉ న్నప్పుడు, నక్సలైట్లతో చర్చలు చెప్పడానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. లోకేష్ నాకు తమ్ముడు లాంటివాడు అని కేటీఆర్ చెప్పారు. మరి తమ్ముడు లోకేష్ తండ్రిని జైల్లో పెట్టినప్పుడు కేటీఆర్ ఎక్కడ ఉన్నాడని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. 2047 నాటికి తెలంగాణ ప్రాధాన్యత రంగాలను వివరించారు. రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి ప్రైవేటు- రంగం మద్దతు గురించి తెలిపారు. అభివృద్ధి కోసం 'తెలంగాణ రైజింగ్ 2047' రూపొందించుకున్నట్లు- చెప్పారు. హైదరాబాద్‌లో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. నగరంలో ఆర్ఆర్ఆర్ కూడా నిర్మిస్తున్నాం. ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నాం. మెట్రోలో ప్రస్తుతం రోజుకు 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలనేదే మా లక్ష్యం. గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా మూసీ తీరాన్ని అభివృద్ధి చేస్తాం. దీనికోసం మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. కాలుష్య కారక పరిశ్రమలను హైదరాబాద్ వెలుపలకు తరలిస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం అన్నారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తున్నాం. విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ- ఏర్పాటు- చేస్తాం. హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉ న్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ పిలిప్ డి.ముర్ఫీ ఢిల్లీలో శుక్రవారం భేటీ- అయ్యారు. విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్, మౌలిక వసతులు , మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి... న్యూజెర్సీ గవర్నర్ చర్చించారు. తెలంగాణ విజన్ 2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి వివరించారు. ఐటీ-, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు- న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'తెలంగాణ రైజింగ్ 2047' ఇదే మా నినాదం

**మొదటి పేజీ తరువాయి...**

కార్పొరేషన్ ఏర్పాటు చేశామని సభలో మొదటి పేజీ తరువాయి... చెప్పారు.విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టవిటీ : హైదరాబాద్‌ను నెట్ జీరో సిటీగా మార్చడమే లక్ష్యంగా పని చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాలుష్య కారక పరిశ్రమలను హైదరాబాద్ వెలుపలకు తరలిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో ఈవీ వాహనాలను ప్రోత్సహిస్తున్నా మని సగర్వంగా తెలిపారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నామని, కొత్తగా నిర్మించే సిటీకి భారత్ ఫ్యూచర్ సిటీ అని పేరు పెట్టామని సీఎం హర్షం వ్యక్తం చేశారు. విమానా శ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టవిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు."హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. రూరల్ తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తులు ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నంబర్‌వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. అలాగే 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది తమ లక్ష్యంలో ఒకటి." - రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

ఈ అంశాలపై సాగిన సీఎం ప్రసంగం : ఈ సదస్సులో 2047 నాటికి తెలంగాణ ప్రాధాన్యత రంగాలను సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణ సుస్థిరాభివృద్ధికి ప్రైవేటు రంగం మద్దతు గురించి కూడా వివరించారు. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు ఆదాయ మార్గాలను కూడా సభలో ముఖ్యమంత్రి వివరించారు. ఈ భేటీ అనంతరం న్యూజెర్సీ గవర్నర్ ఫిలిప్ మర్ఫీతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడి అవకాశాల గురించి ఆయనకు ముఖ్యమంత్రి వివరించారు.



పెట్టుబడులే లక్ష్యంగా సీఎం ఢిల్లీ పర్యటన : పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం ఢిల్లీలో పలు కీలక సమావేశాల్లో పాల్గొంటున్నారు. ఇందుకోసం గురువారం సాయంత్రమే ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. పలువురు దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సీఎం వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. అమెజాన్, కార్ల్స్‌బర్గ్, ఉబెర్, గోద్రెజ్ వంటి బహుళ జాతి సంస్థల ప్రతినిధులతో రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చించనున్నారు. అనంతరం వరల్డ్ ఎకనామిక్ ఫోరం అధ్యక్షుడు, సీఈఓ బోర్గే బ్రెండేతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖాముఖి సమావేశంలో పాల్గొంటారు. రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య అవకాశాలను అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించేందుకు ఈ సమావేశాలు దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# 12,452 పోలీసు ఉద్యోగాల భర్తీకి కసరత్తు

**మొదటి పేజీ తరువాయి...**

కలిపి మొత్తం 12,452 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ మేరకు పోలీస్ శాఖ తమ విభాగంలోని ఖాళీల వివరాలతో కూడిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. పోలీస్ ఉన్నతాధికారులు ఆర్థిక శాఖకు అందించిన నివేదిక ప్రకారం, రాష్ట్రంలో ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయాల్సిన పోస్టులు పెద్ద సంఖ్యలో ఉ న్నాయి. వీటిలో అత్యధికంగా సివిల్ పోలీస్ కానిస్టేబుల్ విభాగంలో 8,442 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ తర్వాతి స్థానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) కానిస్టేబుల్ పోస్టులు 3,271 ఉన్నాయి. ఈ రెండు కేటగిరీలలోనే దాదాపు 11 వేలకు పైగా ఖాళీలు ఉ ండటంతో, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న యువతకు ఇది గొప్ప అవకాశంగా మారనుంది. కానిస్టేబుల్ పోస్టులతో పాటు సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) స్థాయి ఉద్యోగాలు కూడా గణనీయ సంఖ్యలో ఉన్నాయి. సివిల్ ఎస్సై కేటగిరీలో 677, ఏఆర్ ఎస్సై కేటగిరీలో 40, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ (టీజీఎస్‌పీ) విభాగంలో 22 పోస్టులు భర్తీ చేయాల్సి ఉందని నివేదికలో పేర్కొన్నారు. శాఖలవారీగా ఖాళీలపై దృష్టి సారించిన ప్రభుత్వం, వీలైనంత త్వరగా ఈ నియామక ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని భావిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీపై ఇచ్చిన హామీ మేరకు ఈ చర్యలు చేపట్టింది. ఎన్నికల సమయంలో ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, లక్షల కొలువులు భర్తీ చేస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో, ఆలస్యం అవుతోందన్న విమర్శలు వస్తున్న తరుణంలో, ఈ భారీ పోలీస్ రిక్రూట్‌మెంట్ ప్రకటన నిరుద్యోగుల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. ప్రభుత్వ ఆమోదం లభించిన వెంటనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు

**మొదటి పేజీ తరువాయి...**

ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుందని పేర్కొన్నారు. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని కేటీఆర్ సూచించారు. ముఖ్యమంత్రి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువుల ఇల్లు కడితే హైడ్రా బుల్డోజర్ ఎందుకు పోదని నిలదీశారు. చెరువుల్లో ఇండ్లు కట్టుకున్న మంత్రుల జోలికి హైడ్రా పోవడం లేదని మండిపడ్డారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డి కుంటలో ఉన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటేస్తే మీ వేలుతో మీ కంటినే పొడుచుకున్నట్టు అవుతుందని సూచించారు. వంద రోజుల్లో అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ దారుణంగా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్ధులకు పెన్షన్, ఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది. కళ్యాణ లక్ష్మి కింద కేసీఆర్ కేవలం లక్ష రూపాయలు ఇస్తున్నారని, మేం అధికారంలోకి వస్తే తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెప్పారని గుర్తుచేశారు. చదువుకునే ఆడపిల్లలకి స్కూటీలు ఇస్తామన్నారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ నేతల లూటీ మాత్రం ఆగడం లేదని కేటీఆర్ విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేమని ఎద్దేవా చేశారు. హైదరాబాదులోని బస్తీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ తమ ఇంటిని కూలగొడుతుందో అని భయంతో బతుకుతున్నారు. తన ఇల్లు కూలగొడతారన్న భయంతో కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తంచేశారు.

# గుజరాత్ అనుభవంతో దేశంలో డిజిటల్ విప్లవం

**మొదటి పేజీ తరువాయి...**

మంత్రి అశ్విని వైష్ణవ్ రాసిన ఒక వ్యాసానికి ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో స్పందించారు.గతంలో ప్రభుత్వ పత్రం కావాలంటే ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు టెక్నాలజీ పుణ్యమా అని అన్నీ మొబైల్ ఫోన్‌లోనే అందుబాటులోకి వచ్చాయని అశ్విని వైష్ణవ్ తన వ్యాసంలో వివరించారు. దీనిపై ప్రధాని స్పందిస్తూ, "ఇండియా స్టాక్, యూపీఐ, జామ్ ట్రినిటీ, కొవిన్ వంటి కార్యక్రమాలతో ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి ప్రజల జీవితాలను మార్చాయి. పాలన మెరుగుపడటంతో పాటు ప్రపంచ వేదికపై భారత్ పాత్రను బలోపేతం చేశాయి" అని మోదీ తెలిపారు.అంతకుముందు తన వ్యాసంలో... ప్రధాని మోదీ దార్శనికతలో టెక్నాలజీకి ఎలాంటి అంతరాలు లేవని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. "ముంబైలోని ఒక వీధి వ్యాపారి, ఒక కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ ఇద్దరూ ఒకే యూపీఐ చెల్లింపుల వ్యవస్థను వాడుతున్నారు. ఇదే అసలైన సమానత్వం. క్యూలో నిల్చున్న చివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలనే 'అంత్యోదయ' స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ కార్యక్రమం రూపుదిద్దుకుంది" అని ఆయన పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ ప్రారంభించిన ప్రయోగాలు, దేశవ్యాప్త డిజిటల్ విప్లవానికి పునాది వేశాయని ఆయన అభిప్రాయపడ్డారు.గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు జ్యోతిగ్రామ్, నర్మదా కాలువపై సోలార్ ప్యానెళ్లు, ఇ-ధర, స్వాగత్ వంటి పథకాలతో టెక్నాలజీని పాలనలో భాగం చేశారని వైష్ణవ్ గుర్తుచేశారు. 2014లో ప్రధాని అయ్యాక గుజరాత్ అనుభవాన్ని దేశవ్యాప్తంగా అమలు చేశారని అన్నారు. దీనిలో భాగంగా ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలైన 'ఇండియా స్టాక్'కు రూపకల్పన జరిగిందని తెలిపారు. 'జామ్' (జన్ ధన్-ఆధార్-మొబైల్) త్రయంతో 53 కోట్లకు పైగా ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకువచ్చారని వివరించారు. ఆధార్ ద్వారా 142 కోట్ల మందికి డిజిటల్ గుర్తింపు లభించిందని, ప్రభుత్వ సేవలు సులభతరం అయ్యాయని చెప్పారు. ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) విధానంతో దళారుల వ్యవస్థకు తెరపడిందని, దీనివల్ల ఇప్పటివరకు రూ. 4.3 లక్షల కోట్లకు పైగా ప్రజాధనం ఆదా అయిందని ఆయన తన వ్యాసంలో స్పష్టం చేశారు.

# అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరా

**మొదటి పేజీ తరువాయి...**

నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొనే తాను కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం చేశారు. "ఎన్నికల్లో ప్రజలకు అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చాను. వారు నన్ను నమ్మి గెలిపించారు. కానీ, బీఆర్ఎస్ ఓడిపోవడంతో నియోజకవర్గానికి అన్యాయం జరుగుతుందని భావించాను. అందుకే అధికార పార్టీతో కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని అనుకున్నాను" అని ఆయన వివరించారు. గత ఏడాదిన్నరగా కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నానని, తన విజ్ఞప్తి మేరకు దేవాదుల కాల్వల మరమ్మతులకు, ఇతర అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచి నిధులు కూడా మంజూరు చేశారని కడియం శ్రీహరి తెలిపారు. అయితే, ఆయన వివరణతో బీఆర్ఎస్ శ్రేణులు ఏకీభవించడం లేదు. కడియం ప్రజాతీర్పును అవమానించారని, వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేస్తూ పోస్టు కార్డుల ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తున్నారు. నియోజకవర్గంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, ఈ సమస్యను పరిష్కరించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని రైతులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో స్థానికంగా కడియం శ్రీహరిపై ఒత్తిడి రోజురోజుకు పెరుగుతోంది.

# రైతులకు అండగా ప్రభుత్వం ఉంది

### నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి రెండు పంటలకు సాగునీరు అందాలి

### అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనుల్లో వేగం పెంచాలి




స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సమస్యల పైన జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం లో మాట్లాడుతున్నా ఎమ్మెల్యే కడియం

జనగామ,సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం): జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో నీటిపారుదల పనులు, యూరియా పంపిణీ లపై జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్, నీటిపారుదల చీఫ్ ఇంజనీర్ సుధీర్ లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ...నియోజకవర్గ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. చుక్క నీరు కూడా వృధాకాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, దేవాదుల ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం నీరు ఎట్టి పరిస్థితుల్లోనూ వృధాకాకూడదని అధికారులకు సూచించారు. రిజర్వాయర్ల వారీగా సమీక్షిస్తూ ఆయా పరిధిలో చెరువులు కుంటలు నింపాలని ఇప్పటికే వర్షంతో నిండిన చెరువుల నీరు వృధా కాకుండా షటర్లు నిర్వహణ చేపట్టాలని తెలిపారు. నీటి నిర్వహణ తప్పనిసరిగా తెలియజేస్తూ నీటి పారుదల ఇంజనీరింగ్ అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకోని కార్యాచరణ రూపొందించుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో యూరియా పంపిణీ కై జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను శాసనసభ్యులు కడియం శ్రీహరి అధికారులను ప్రశంసించారు. ఇలాగే 10రోజుల పాటు వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో యూరియా పంపిణీ ప్రశాంతంగా కొనసాగించాలన్నారు. అధికారుల సహకారంతో తన నియోజకవర్గంలో రెండో పంటకు సాగునీరు అందిస్తానని యూరియా కొరత లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని అధికారులను కోరారు. రాష్ట్రంలోనే జనగామ జిల్లాకు మంచి పేరు తేవాలని అధికారులను కోరారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సుహాసిని జనగామ స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్ డి.ఎస్ .వెంకన్న, వ్యవసాయ శాఖ అధికారిని అంబికా సోనీ తహసిల్దార్లు ఇంజనీరింగ్, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం: ఎస్ఈ వెంకటేశ్వర్లు

కొత్తకోట, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)విద్యుత్తు వినియోగ దారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎస్ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం కొత్తకోట మండల కేంద్రము లోని కానాయపల్లి సబ్ స్టేషన్ లో డి ఈ శ్రీనివాసులు, ఏ డి ఈ శివశంకర్ రెడ్డి, ఏఈ నరసింహ, ఏడిఈ శివశంకర్ రెడ్డి లు కొత్తకోట పట్టణ, మండలం మాధనాపురం మండలాల విద్యుత్తు వినియోగదారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్తు అధికారులు మాట్లాడుతూ... విద్యుత్ వినియోగంలో ఎలాంటి సేవా లోపం తలెత్తినా వెంటనే స్పందిస్తామని,విద్యుత్తు మీటర్లు,బిల్లులు,డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు సమస్యలపై గానీ,ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరిస్తామన్నారు. వినియోగదారులు విద్యుత్తు సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన సమస్యల పరిష్కరిస్తామన్నారు. అనంతరం వినియోగదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరసింహ, నిషార్,మార్కెట్ కమిటీ ఛైర్మన్ పల్లే పాగు ప్రశాంత్, మండల అధ్యక్షుడు నాగారపు బీచుపల్లి,టౌన్ అధ్యక్షులు పోతుల పల్లి శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి పాపయ్య గారి కృష్ణారెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ ఎన్ జే బోయేజ్,మాజీ సర్పంచ్ చర్లపల్లి శేఖర్ రెడ్డి, ముజీబ్,సంద వెంకటేష్,రవీందర్ రెడ్డి,మోహన్ రెడ్డి,రాం రెడ్డి,మాజీ సర్పంచ్ మాసన్న,మాజీ ఎంపీటీసీ సురేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## కొత్తకోటలో ఎస్ సి వసతి గృహం ఏర్పాటు చేయాలి: ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీకి ఎస్సీ కాలేజీ వసతి గృహం మంజూరు చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జిఎంఆర్ కలసి కోరారు. శుక్రవారం హైదరాబాదులోని సెక్రటేరియట్ లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలసి కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్సీ కాలేజీ వసతిగృహం మంజూరు చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.




స్నాతకోత్సవం లో డిగ్రీ పట్టా పొందిన ఆనందంలో...




కుటుంబ సభ్యులతో...



మెరిటోరియస్ టీచర్ అవార్డు అందుకుంటూ....



వెటర్నరీ వర్సిటీ ఫాకల్టీ తో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



డిగ్రీలు పొందిన విద్యార్థులతో వీసీ ప్రొఫెసర్ ఎం జ్ఞాన ప్రకాష్ తదితరులు

పీవీ నర్సింహ్మారావు పశు వైద్య విశ్వవిద్యాలయం 5వ స్నాత కోత్సవానికి హాజరైన వర్సిటీ చాన్సలర్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తో పశువైద్య విశ్వవిద్యాలయం ఉన్నతా ధికారులు

గవర్నర్ చేతుల మీదుగా మెరిటోరియస్ టీచర్ అవార్డు తీసుకుంటున్న డాక్టర్ బి.అనిల్ కుమార్

డిగ్రీ పొందిన సంతోషంలో ఓ విద్యార్థి ఫోటోకు ఫోజ్ ఇస్తు....

డిగ్రీ పొందిన సంతోషంలో కుటుంబ సభ్యులతో..

పశు వైద్య విశ్వవిద్యాలయం 5వ స్నాత కోత్సవంలో డిగ్రీలు పొందిన విద్యార్థులతో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎంజ్ఞాన ప్రకాశ్ తదితరులు

బుద్వేల్, నమస్తే ఉదయం



డాక్టర్ కల్నాల్ మాచర్ల బిక్షపతిని సన్మానిస్తున్న టిఆర్పి రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

## జనగామలో పర్యటించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) వ్యవస్థాపకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

జనగామ, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం) : జనగామ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) వ్యవస్థాపకుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శుక్రవారం జనగామ లో పర్యటన చేశారు. పార్టీ స్థాపించిన మొదటిసారిగా జనగామ కు విచ్చేసిన సందర్భంగా మల్లన్న జిల్లాలోని పలువురు ప్రముఖులను మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు. అనంతరం ఆయుష్మాన్ హాస్పిటల్ డాక్టర్ మాజీ కల్నన్ మాచర్ల బిక్షపతిని కలిసి శాలువా కప్పి సన్మానించారు. పార్టీ ఆవిర్భవించిన మొట్టమొదటిసారిగా రాష్ట్ర కార్యవర్గం జనగామ జిల్లాకి విచ్చేసిన సందర్భంగా టిఆర్పి రాష్ట్ర కార్యవర్గమైన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు సుదగాని హరీష్ శంకర్ గౌడ్, మాదం రజిని కుమార్ యాదవ్, టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వట్టే జానయ్య యాదవ్, సంగం సూర్యా రావు, పల్లబోయిన అశోక్ ముదిరాజ్, జ్యోతి సండాల్, వేములవాడ మదన్ మోహన్ చారి, లింగాల గంగాధర్, టిఆర్పి కోశాధికారి కలివేముల మధు, ఉప కోశాధికారి కొకలకొండ మనోజ్, టిఆర్పి కార్యదర్శులు భావన వెంకట్, బస్వాపురం నగేష్ ముదిరాజ్, బుస్సాపూర్ శంకర్, ప్రసన్నకుమారి, శివవీర్ రెడ్డి, ప్రవీణ్, గద్వాల్ రమేష్ యాదవ్ లను తదితరులను టిఆర్పి నాయకురాలు చేరుకూరి మౌనిక యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి నాయకులు గాడిపెల్లి యాకన్న, చిర్ర వీరస్వామి, మంద దిలీప్, ఊదరి సతీష్, సునీల్, గండి ప్రవీణ్, బిసి నాయకులు జి.కృష్ణ, నర్సింహా చారి, దిగ్గోజు సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



ఓబులకేశ్వపూర్ పీహెచ్సిలో రికార్డ్స్ పరిశీలన చేస్తున్నా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్

## మెరుగైన వైద్య సేవలందించాలి

### ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం): నిరుపేదలకు వైద్య సేవలు అందించడం పట్ల డాక్టర్ లు బాధ్యత యుతంగా వ్యవహారించాలని ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఓబుల్కేశ్వపూర్ పీహెచ్సి ని ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ ఆకస్మిక తనికి చేసారు. ముందుగా డ్యూటీ డాక్టర్ ల రిజిస్టర్, ఒపీ, ఇన్ పేషంట్ తదితర రిజిస్టర్ లను పరిశీలించారు. స్వస్థ నారీ సశక్తి పరివార్ అభయాన్ ప్రోగ్రామ్ లో భాగంగా ఈ రోజు పిఎచ్సీ లో ప్రముఖ డెంటల్ డాక్టర్ చే ఎస్పెషాలిటీ రోజు నిర్వహిస్తున్న క్లినిక్ ని ఇంచార్జ్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్బంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎన్ఎస్పిఎ స్పెషాలిటీ ఒపీ సేవలు ప్రతీ గ్రామంలో అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ సర్వీసెస్ గురంచి ఒపీ, ఇన్ పేషెంట్స్ ని అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ ని ఎస్ఎన్ఎస్పిఎ సేవలు గురంచి గ్రామ ప్రజలకి తెలియజేయాలని సూచించారు .ఇన్ పేషెంట్స్, ఎఎన్సి కేసులతో మాట్లాడి పీహెచ్సి లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పీహెచ్సి ఆవరణ అంత పరిశుభ్రం గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో డిఎమ్ఎచ్ఓ మల్లిఖార్జున రావు, డాక్టర్ ప్రవీణ్,డ్యూటీ డాక్టర్ లు పీహెచ్సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



బమ్మెరలో పోతన సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత, కవి బోయి భీమన్న జయంతి వేడుకల దృశ్యం

## బమ్మెరలో ఘనంగా జరిగిన కవి బోయి భీమన్న కవి జయంతి వేడుకలు

జనగామ, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం)’ జిల్లా లోని పాలకుర్తి శుక్రవారం మండలం,బమ్మెర గ్రామంలో శుక్రవారం పోతన సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత కళా ప్రపూర్ణ బోయి భీమన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పోతన సాహిత్య కళావేదిక అధ్యక్ష కార్యదర్శులు మాన్యపు భుజే%శీ%దర్, దేవసాని ఉపేందర్, బమ్మెర దేవస్థాన మాజీ చైర్మన్ పెందోట వెంకటాచారి, రజక సంఘం రాష్ట్ర నాయకులు మాడరాజు యాకయ్య, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోయి భీమన్న ప్రముఖ రచయిత వీరు రాసిన జయ జయహే అంబేద్కర దళితులకు జాతీయ గేయంఐ నేటికీ ఊరూరా ప్రార్థన గీతంగా మారు మోగుతుందని వారన్నారు. బోయి భీమన్న 1971లో కళా ప్రపూర్ణ, 1973లో పద్మశ్రీ, 1970లో కేంద్ర సాహిత్య అవార్డు, 2001 లో పద్మభూషణ్ పురస్కారం తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాహిత్య పురస్కారం పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాడరాజు భాస్కర్, కొత్తొజు మహేష్, మాడరాజ్ అశోక్, అరుణ్, భద్రి, మల్లయ్య, నవీన్, కిరణ్,సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇబ్బందులు లేకుండా
# బతుకమ్మ ఏర్పాట్లు చేయాలి

**జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించిన**
**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం) భారతదేశంలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణలోనే పూలతో బతుకమ్మను చేసి గౌరమ్మను పూజించే సంప్రదాయం వందల సంవత్సరాలుగా కొనసాగుతోందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం రంగధాముని చెరువు (ఐ.డి.ఎల్.) బతుకమ్మ పనులు పరిశీలించి బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులతో కలిసి బతకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూకట్ పల్లిలో అమావాస్య ముందు రోజు నుంచే బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. గతంలో బతుకమ్మలను మురికి నీటిలో వేసేవారని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రత్యేకంగా మంచినీటితో కోనేరులు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ పండుగకు మహిళకు చీరలు పంపిణీ చేసేవాళ్లం, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నుంచి చీరలు ఇవ్వడం మానేశారని విమర్శించారు. తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మను అందరూ కలిసి ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఐడిఎల్ చెరువు, బొయిని చెరువు ప్రాంతాల్లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పండుగ రోజున విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. కోనేరుల్లో మంచి నీటిని నింపాలని, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమల మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు , వెంకటేష్, ప్రభాకర్ గౌడ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## దేశ భద్రత విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్న ప్రధాని నరేంద్రమోడీ : తోకల

బుద్వేల్, సెప్టెంబరు 19 (నమస్తే ఉదయం) : ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మైలార్దేవుపల్లి బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మీ ఆధ్వర్యంలో పద్మశాలిపురం సాయి కాలనీలో గల శ్రీ సాయి గ్రామర్ హై స్కూల్ లో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వికసిత్ భారత్, ఆత్మ నిర్బర్ భారత్ దిశగా ఈ నాటి విద్యార్థులు, యువత ముందుకు సాగాలన్నారు. ఆపరేషన్ సింధూర్ లో దేశం చేసిన గొప్ప పోరాట పటిమను విద్యార్థులకు వివరించారు. జాతీయ భద్రత, పేదరిక నిర్మూలనలో ప్రధాని నరేంద్రమోడీ తీసుకుంటున్న చర్యలను విద్యార్థులకు వివరించారు. డిజిటల్ ఇండియా పట్ల దేశ ప్రధాని కలిగిన దూర దృ ష్టిని, రాబోయే తరాలకు అది చేసే మేలు ను గురించి కార్పొరేటర్ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అడికె జనార్ధన్. జి.పాండు యాదవ్, ధనలక్ష్మీ, తిరుపతమ్మ, జయంతి, భాగ్య, అంజమ్మ, లక్ష్మీ, ప్రభావతి, పూజ, అండాలు, బుచ్చిరెడ్డి, నర్సిరెడ్డి, మన్మోహన్ రెడ్డి, బొల్ల రామక్రిష్ణ, పాఠశాల కరస్పాండెంట్ ఏపీ చారి, ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.



రాంజయ్ కుమార్

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో వ్యక్తి దుర్మరణం

బుద్వేల్, సెప్టెంబరు 19(నమస్తే ఉదయం): విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ సంఘటన శుక్రవారం సాయంత్రం ఉప్పర్ పల్లి పిల్లర్ నెంబర్ 181 వద్ద జరిగింది. ఉత్తరప్రదేశ్ చెందిన రాం జయ్ కుమార్ శంషాబాద్ లో నివాసం ఉంటూ ఆక్ట్ ఫైబర్ ఇంటర్నెట్ లో పనిచేస్తున్నాడు. కేబుల్ వైర్ బాగు చేస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం నుంచి కరెంట్ షాక్ కు గురై గాయాల పాలయ్యాడు . అతన్ని స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా అతను మరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారు.



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు ను కలసిన మైలార్ దేవుపల్లి డివిజన్ నాయకులు

## పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు ఉంటుంది

**బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు**

బుద్వేల్, సెప్టెంబరు 19 (నమస్తే ఉదయం) : మైలార్దేవుపల్లి డివిజన్ లో బీజేపీ బలోపేతానికి చేస్తున్న కృషిని వివరిస్తు శుక్రవారం డివిజన్ - 2 అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు ను కలిశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని ఈ సందర్భంగా రాంచందర్ రావు సూచించినట్లు సూరెడ్డి వినయ్ రెడ్డి తెలిపారు. పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా, మచ్చలేని నాయకత్వం కలిగి పనిచేయాలన్నారు. అప్పుడు పార్టా వారి సేవలను గుర్తిస్తుందన్నారు. క్రమశిక్షణారహితంగా ఎవరైన పనిచేస్తే పార్టీ గమనిస్తుం దన్నారు. ఎన్ రాంచందర్ రావు ను కలసిని వారిలో బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ పొన్నమోని మల్లేశ్ యాదవ్, ఓబీసీ రాష్ట్ర నాయకులు అడికె రాజు, ఎస్సీ మోర్చా చేవేళ్ల పార్లమెంటు కన్వీనర్ జోగు రవి. ఓబీసీ మోర్చా రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ బొమ్మరాజు నర్సింహ్మ, నాయకులు గూడూరి అంజి, సామ రాహుల్ రెడ్డి, రాంప్రసాద్ గౌడ్, కొత్త సోల్కర్ రెడ్డి లు ఉన్నారు.

## నేడు షాబాద్‌లో విద్యుత్ సరఫరాల అంతరాయం



శంషాబాద్, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం)షాబాద్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్రా నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 10.00 గంటల వరకు షాపూర్ పారిశ్రామిక విద్యుత్ ఫీడర్ పరిధి, గండిగూడ వ్యవసాయ విద్యుత్ ఫీడర్, శంకరాపురం విద్యుత్ ఫీడర్, ఉదయం %టతీశీవి% 10. గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రాంతంలో రోడ్డు వెడల్పు పనుల కోసం, కొత్త 11 కెవి విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం గన్నీయగూడ, సెరెన్ రిసార్ట్స్, ఎలైట్ హెూమ్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.



### అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ
## ఏకకాలంలో జరగాలి

**తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ వి. బాలకిష్టా రెడ్డి**

హైదరాబాద్, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం) అభివృద్ధి చెందిన దేశాలు పర్యావరణ పరిరక్షణ వైపు మొగ్గు చూపుతుంటే, అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకున్నాయని అయితే అన్ని దేశాలు అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలుగా ఏకకాలంలో జరిగేటట్టు చూసుకోవాల్సిన బాధ్యత ఉందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ వి. బాలకిష్టా రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వేదికగా రెండు రోజులు పాటు 18, 19 తేదీల్లో జరుగుతున్న ఉద్యానరంగంపై పర్యావరణ మార్పులు అనే జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వచ్చే 20, 30 సంవత్సరాల పాటు కచ్చితంగా పర్యావరణ మార్పుల ప్రభావం ఉండనుందని అందుకు అనుగుణంగా పర్యావరణ నాణ్యతను కాపాడుకొని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఆయన తెలిపారు. ఎర్త్ సమ్మిట్, ఈఎన్ఎఫ్సీసీ, UNEP తదితర చట్టాలకు అనుగుణంగా దేశంలో ఉన్న 42 రకాల నియమాల అనుగుణంగా అందరూ ప్రవర్తించాలని ఆయన అన్నారు. పర్యావరణం మార్పులు ప్రపంచవ్యాప్తంగా వస్తున్నాయని అయితే వాటిని తట్టుకునే దీటైన కార్యక్రమాలు స్థానికంగానే రావాల్సి ఉంది. అందరూ కలిసికట్టుగా ఈ కర్తవ్యానికి ముందుకు సాగాలని ఆయన కోరారు.దేశంలోని ప్రతి పంటకు పర్యావరణ మార్పులు వాటి ప్రభావాన్ని తట్టుకునే అంశాలు, vulnerability మ్యాపింగ్ చేయాలని, అలాగే వాతావరణ ఆధారిత ఉద్యాన, వ్యవసాయ సలహాలను రైతులందరికీ చేర్చేలా విస్తరణ సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి చెప్పారు.

## పోలీసులు స్వాధీనం చేసుకున్న సెల్ పోన్‌ను ఇప్పిస్తానని చెప్పి రూ.2వేలు లాక్కున్న యువకుడు అరెస్ట్



షేక్ సమీర్

బుద్వేల్, సెప్టెంబరు 19 (నమస్తే ఉదయం): పోలీసులు స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ ను ఇప్పిస్థానని, బలవంతంగా ఓ యువకుని నుంచి రూ. 2వేలను లాక్కున్న మరో యువకుణ్ని అత్తాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్ కు తరలించారు. వివరాలను ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు వెల్లడించారు. ఈ నెల 13న అర్ధరాత్రి 12:30 గంటలకు షేక్ మీరా అనే యువకుడు మరి కొందరు స్నేహితులతో ఎం ఎం సహడీ నజీర్ షెటర్ వద్ద ఫోన్ లో లూడో అడుతున్నారు. ఆ సమయంలో నైట్ డ్యూటీలో అక్కడికి వచ్చిన అత్తాపూర్ పోలీసులు షేక్ మీరా సెల్ పోన్ లాక్కున్నారు. ఈ విషయంలో ఎం ఎం పహడీకి చెందిన షేక్ సమీర్ (30) ఈ నెల 18న పోలీసులు స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ ను ఇప్పిస్తానని షేక్ మీరా వద్దకు వచ్చి అతని వద్ద నుంచి బలవంతంగా రూ. 2వేలు తీసుకున్నాడు. దీంతో షేక్ మీరా అత్తాపూర్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు షేక్ సమీర్ ను అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్ కు తరలించారు.



### కల్యాణి నగర్ కాలనీ ముంపుకు
## బాధ్యులు ఎమ్మెల్యే, కార్పొరేటర్

**వరద ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటాం**

**ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి**

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19 (నమస్తే ఉదయం)ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బాలానగర్ డివిజన్ లోని లోతట్టు ప్రాంతాలైన కల్యాణి నగర్ కాలనీ ముంపుకు గురైందని తెలుసుకొని వెంటనే స్పందించి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంఛార్జి, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ తో సంప్రదించి,ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య సహకారంతో ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర రెడ్డి హైడ్రా టీంను రంగం లోకి దింపి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ కల్యాణి నగర్ కాలనీ ముంపుకు బాధ్యులని ఆరోపించారు. ఈ సమస్య ఎప్పటినుండో ఉందని, శాశ్వత పరిష్కారం కోసం ఎప్పుడు ప్రత్నించలేదని అన్నారు. కేవలం కాలనీ "ఓట్ల- రాజకీయం" చేశారని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నియోజకవర్గ ఇంఛార్జి బండి రమేష్ దృష్టికి సమస్యను తీసుకొనివెళ్ళి శాశ్వత పరిష్కారం చూపిస్తాం అని అన్నారు. వరద నీటిని హైడ్రా టీంతో నీటిని మోటార్ సహాయంతో తోడి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించిన యుగంధర్ రెడ్డి కి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్యాణి నగర్ ప్రెసిడెంట్ వసంత్ రావు, మాజీ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ నాగరాజు, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, కాలకుంట్ల స్వాతి, త్రిలోచన్, శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ నాయకులు ముక్తార్ అహ్మద్, ఖాదర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉత్తమ బోధనలు చేపడతాం: తిమ్మప్ప



గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19(నమస్తే ఉదయం) పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ బోధనలు చేపడతామని మండల విద్యాధికారి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బాలభవన్ లో జరిగిన జిల్లా స్థాయి బోధనా అభ్యసన సామాగ్రి మేళాలో గద్వాల మండలం నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికై జిల్లా విద్యాశాఖాధికారి చేతుల మీదుగా మండల ప్రజా పరిషత్ పాఠశాల కొండపల్లి అవార్డు అందుకున్నారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ... పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప భవిష్యత్తులో ఉత్తమ బోధన చేస్తామని పాఠశాల కు మంచి పేరు తీసుకవస్తామని తెలియచేశారు.ఈ అవార్డు రావడానికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733